మంద జగన్నాథానికి ఘన నివాళి

వనపర్తి టౌన్ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తిటౌన్/ఎర్రవల్లిచౌరస్తా/పెబ్బేరు /పాన్‌గల్/అయిజ, జనవరి 13 : నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం మృతిపై సోమవారం బీఆర్ఎస్ నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముందుగా మంద జగన్నాథం చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ లు బీఆర్ఎస్ పార్టీలో మంద జగన్నాథం సుదీర్ఘకాలం పనిచేసి లోక్‌సభ సభ్యులుగా, ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. అదేవిధంగా ఎర్రవల్లి చౌరస్తాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ మందజగన్నాథం చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రప టానికి పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. మాజీ ఎంపీ మంద జగన్నాథం రాష్ట్రసాధనలో పార్లమెంట్‌లో పోరాడి యోధుడిని కోల్పోవడం బాధాకరమని పాన్‌గల్ గిరిజన సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రూనాయక్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో మాజీ ఎంపీ మంద జగన్నాథం పార్థివదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అయిజ పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో మాజీ ఎంపీ మంద జగన్నాథం చిత్రప టానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంపీగా మంద పార్లమెంట్‌లో కీలక పాత్ర పోషించాడని కొనియాడారు. అయిజ పట్టణంలో నెలకొల్పిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేయడంలో ప్రముఖ పాత్ర మంద జగన్నాథందే అన్నారు. ఆయన లేని లోటు తీరనిదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మీడియా కన్వీనర్ ఆశోక్, కౌన్సిలర్ నాగన్నయాదవ్, నాయకులు ఖాదర్, రాము, హుస్సేన్, గౌడనాయక్, రహీం, విజయ్, నాగరాజు, విజయమోహన్, బాబునాయక్, శివ, లక్ష్మణ్, రమేశ్, సత్తి, కృష్ణయ్య, మాజీ సర్పంచ్ రవి, రాగన్న, పెద్దల క్షన్న, రుక్మానందరెడ్డి, భాస్కర్, నర్సింహ, నారాయణ, మునుస్వామి, శ్రీను, కృష్ణసాగర్, సుందర్, లోకారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు, వెంకటేశ్, రాజశేఖర్, సాయినాథ్, ఎల్లారెడ్డి, గోపిబాబు, ఎల్లయ్య, విశ్వరూపం, బాలస్వామి, రమేశ్, సందీప్ పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో

పెబ్బేరులో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తిటౌన్ : భోగి మంట వేసుకుంటున్న పట్టణ వాసులు

ఊరూరా సంక్రాంతి శోభ

- వాకిళ్లను ముద్దాడిన రంగ వల్లులు
- పతంగులు ఎగురవేసిన చిన్నారులు
- పట్టణాల నుంచి సొంతూళ్లకు పల్లె ప్రజలు

అయిజ/గద్వాల/గద్వాల రూరల్/ఆత్మకూరు/వనపర్తి టౌన్/గోపాల్‌పేట /మల్దకల్/పాన్‌గల్/కొత్త కోట, జనవరి 13 : పల్లెలు, పట్టణాలకు సంక్రాంతి శోభ వచ్చింది. ఎక్కడెక్కడో ఉంటున్న పల్లె ప్రజలు పండుగకు సొంతూళ్లకు వచ్చారు. దీంతో ప్రతి ఇంటా సందడి నెలకొన్నది. ప్రతి ఇంటి వాకిళ్లు రంగ వల్లులతో ముద్దాడాయి. అయిజ పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారక ముందే మహిళలు, యువతులు, చిన్నారులు ఇంటి ముంగిట ముచ్చట గొలిపే రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పేర్చి పూజలు చేశారు. తెల్లవారు జామునే ఇంటి ముంగిట భోగి మంటలు వేసి, చుట్టూ బొడ్డెమ్మలు, కోలాటాలు వేశారు. సంక్రాంతి మొదటి రోజు భోగి కావడంతో ప్రతి ఇంటిలో నువ్వులతో చేసిన రొట్టెలు, కల కుళగాయలతో కూరలను వండుకొని ఆరగించారు. పిల్లలు పతంగులను సంతోషంగా ఎగురవేసి సంబురాలు చేసుకొన్నారు. మంగళవారం మకర సంక్రాంతి, బుధవారం కనుమ పండుగను జరుపుకోనున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సోమవారం పలు వార్డులు, కాలనీల్లో భోగి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలర్ సత్యం సాగర్ ఆధ్వర్యంలో, 30వ వార్డులో బీఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తెల్లవారుజామ భోగి మంట వెలిగించి భోగి వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా గద్వాల, ఆత్మకూరు, గోపాల్‌పేట, మల్దకల్, పాన్‌గల్, కొత్త కోట మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు భోగ భాగ్యాలతో సంబురంగా భోగి పండుగను జరుపుకొన్నారు. సోమవారం ఉదయం నుంచే భోగి మంటలు వేస్తూ ఇళ్ల ఎదుట మహిళలు ముగ్గులు వేసి గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి నవధాన్యాలు పోసి పూజలు నిర్వహించారు.

అయిజ : నర్సింహకాలనీలో ఇంటి ముంగిట రంగురంగుల ముగ్గ వేస్తున్న యువతి

గద్వాల : భోగి మంటల వద్ద కాలనీవాసులు

ఆత్మకూరు హనుమాన్‌నగర్‌లో భోగి మంటలు వేసుకున్న చిన్నారులు

పాన్‌గల్‌లో బోగిమంటలు కాచుకుంటున్న గ్రామస్తులు

కొత్తకోటలో బోగి మంటలు వేసుకుంటున్న ఆరోగ్య వాకింగ్ క్లబ్ సభ్యులు

భోగి మంట చుట్టు గ్రామస్తులు

ఎస్సైపై చర్యలు తీసుకోవాలి

అయిజ, జనవరి 13 : నన్ను, నా కుటుంబ సభ్యులను గత పది రోజులుగా భయభ్రాంతులకు గురి చేస్తున్న అయిజ ఎస్సై విజయ్‌భాస్కర్‌పై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మొగులయ్యను అయిజ పట్టణానికి చెందిన ఏజీజీకే ట్రేడర్స్ యజమాని నరేంద్ర కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో డీఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. మండలంలోని తూంకుంట గ్రామానికి చెందిన గజేంద్రగౌడ్ ఏజీజీకే ట్రేడర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నిర్వహకుడిగా వ్యవహరించారు. కంపెనీ లావాదేవీల్లో భాగంగా గజేంద్ర గౌడ్‌ఆధీనంలో ఉన్న కోట్ల శ్రీనివాస రెడ్డికి సంబంధించిన సర్వే. నం.757/ఏ/2లో 3.33 ఎకరాల పొలంను అయిజ పట్టణానికి చెందిన టీ లక్ష్మి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసినందుగానూ కోట్ల శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా గజేంద్ర గౌడ్‌కు అప్పుగా రూ. 60లక్షలు మధ్యవర్తిగా ఉంటూ పొలం పేరు మీద డబ్బులు ఇవ్వడం జరిగిందని నరేంద్ర తెలిపారు. రూ.60 లక్షల నగదుకు 6 నెలల్లో గజేంద్ర గౌడ్‌చెల్లించి టీ.లక్ష్మి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించిన పొలంను గజేంద్రగౌడ్ సూచించిన వ్యక్తి పేరు మీద తిరిగి రిజిస్ట్రేషన్ చేయాలని ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా ఆరు నెలలకు రూ.18 లక్షలు లక్ష్మికి చెల్లించారు. అయితే మిగిలిన డబ్బుల విషయమై గజేంద్రగౌడ్‌ను అడుగగా టీ లక్ష్మి పేరుతో ఉన్న 3.33 ఎకరాల భూమిని మిగిలిన డబ్బులు చెల్లించకుండా గజేంద్రగౌడ్ సూచించిన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని ఎస్సై భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వెల్లడించారు. గజేంద్ర గౌడ్‌కు ఎస్సై వత్తాసు పలుకుతూ భూమి రిజిస్ట్రేషన్ చేయించని పక్షంలో నన్ను, నా కుటుంబ సభ్యులను బెదిరిస్తూ మాపై అక్రమ కేసులు పెడతామని, మీ ఇంటిని, ఆస్తులను సీజ్ చేస్తామని ఫోన్‌లో గంటగంటకూ కాల్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని డీఎస్పీకి వివరించారు. నా మొబైల్ నెంబర్‌ను ట్రేస్ చేసి వేధిస్తున్నారని వివరించారు. చివరికి మొబైల్ నెంబర్‌ను స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లినట్లు తెలిపారు. ఎస్సై విజయ్ భాస్కర్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకుని తన ప్రాణానికి రక్షణ కల్పించాలని డీఎస్పీని కోరారు.

డీఎస్పీ కార్యాలయం వద్ద ఏజీజీకే బాధితుడు నరేంద్ర

ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి

ఎర్రవల్లి చౌరస్తా, జనవరి 13 : ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగను నిర్వహించుకోవాలని ఇటిక్యాల ఎస్సై వెంకటేశ్ సోమవారం ప్రకటనలో ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ, గ్రామాల్లో నిర్వహించే జాతరల సందర్భంగా ఎలాంటి చట్టవ్యతిరేక పనులు పేకాట, కోడి పందాలు, ఎద్దులతో బండలాగుడు పోటీలు, జూదం వంటి ఆటలు ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలందరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు.

యువకులకు క్రీడా పరికరాలు పంపిణీ

గోపాల్‌పేట, జనవరి 13 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని పొల్కెపహాడ్‌గ్రామానికి చెందిన జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి (మాజీ ఎంపీటీసీ మంద రత్నకుమారి భర్త) సోమవారం గ్రామ యువకులకు క్రికెట్, వాలీబాల్, నెట్‌బాల్ బ్యాట్స్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైని సన్మానించిన ఐజీ

అమరచింత, జనవరి 13 : మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్‌లో ఈనెల 1వ తేదీన చోరీకి విఫలయత్నం చేసిన నిందితులను కేవలం ఐదు రోజుల్లోనే పట్టుకున్న అమరచింత ఎస్సై సురేశ్‌ను సోమవారం ఐజీ రమేశ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సంక్రాంతి పండుగ కోసం సతీసమేతంగా మస్తీ పుల్‌కు చేరుకున్న ఐజీ రమేశ్‌రెడ్డి ఎస్సై సురేశ్‌ను గ్రామానికి ఆహ్వానించి పూలమాల, శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మకూర్ సీఐ శివశంకర్, ఆత్మకూర్ ఎస్సై నరేందర్ తోపాటు గ్రామ ప్రముఖులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

గోప్లాపూర్‌లో క్రికెట్ పోటీలు ప్రారంభం

పోటీలను ప్రారంభిస్తున్న కిశోర్‌కుమార్

పాన్‌గల్, జనవరి 13 : మండలంలోని గోప్లా పుల్‌లో బొమ్మ రమేశ్ జ్ఞాపకార్థం సోమవారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సోమిశెట్టి కిశోర్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ.5016, ద్వితీయ బహుమతిగా రూ.3016 అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గురుకుమార్, సుమన్, మహబూబ్‌అలీ, ఆంజనేయులు, రాజు, జహీరుద్దీన్, నరేశ్, సాగర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మేపు విషయంలో ఘర్షణ

అయిజ రూరల్, జనవరి 13 : మండలంలోని బింగిదొడ్డిలో గొర్రెలు మేపు విషయంలో ఘర్షణ జరిగి రెండు గొర్రెలు మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కథనం మేరకు గ్రామానికి చెందిన కుర్వ వెంకటేశ్ తన గొర్రెలను ఉప్పరి విరుపాక్షి బీడు పొలంలో మేపు తుండగా విరుపాక్షి గొర్రెలను తన పొలంలో మేప వద్దని వాదించాడు. ఈ విషయంలో ఇరువురి మధ్య మాటమాట పెరిగి ఘర్షణ జరిగింది. ఇందులో రెండు గొర్రెలు మృతి చెందాయని ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

అమరచింత, జనవరి 13 : క్రీడలు యువకుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అమరచింత ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. సోమవారం సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలోని సింగంపేటలో నిర్వహించిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులకు కొదవ లేదని, కొద్దిగా ప్రోత్సాహం అందిస్తే వారు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యన్న, విజయలక్ష్మి, రఘు, ఆంజనేయులు, నారాయణతోపాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, జనవరి 13 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన లక్ష్మి (74) అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలి కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు T.Narsimhulu S/o Chinna Savaranna, age 34 years, Occ: Business, R/o H.No.9-98, Ghattu Village & Mandal Jogulambha Gadwal Dist., **Applicant/ Borrower/ Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open Plot No.27 admeasuring 133.3 Sq.yrds., situated at Ghattu Village & Mdl., Jogulambha Gadwal Dist., which is bounded as under: **East:** Plot No.28, **West:** 25"Road, **North:** Maldakal to Ghattu Road, **South:** Plot No.32
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ **I, PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINA REDDY,** R/o H.No: 1-3/1, Mahammadabad, Wanaparthy Dist. Telangana., hereby State that my name was recorded in My Passport **No. B88033193** as POCHALLA PRATHAP REDDY S/o CHINNA REDDY POCHALLA. My actual and correct name is **PUCHALA PRATHAP REDDY** S/o **PUCHALA CHINNA REDDY.**
NT-MBNR

CHANGE OF NAME
★ **I, GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist. Telangana., hereby state that my name was recorded in my Passport **No.A8489920** as GUNDLA LAXMI REDDY. My actual and correct name is **GUNDLA LAXMA REDDY** S/o **GUNDLA GAL REDDY.**
NT-MBNR

CHANGE OF NAME
★ **I, Gundla Radha W/o Gundla Laxma Reddy,** R/o H.No: 39-19, Bandar Nagar, Wanaparthy Town and Dist.Telangana., hereby state that I have changed My name from **Gundla Radha Rani to Gundla Radha.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ముగిసిన హెచ్‌పీఎల్ క్రికెట్ పోటీలు

గోపాల్‌పేట, జనవరి 13 : మండల కేంద్రంలోని హనుమాండ్లగడ్డలో మూడు రోజులుగా జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్ -2 క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. మొదటి స్థానంలో బెంగాల్ టైగర్స్ టీం, రెండో స్థానంలో హనుమాండ్ల గడ్డ లయన్స్ టీం, మూడో స్థానంలో హనుమాండ్ల గడ్డ గేమ్ చేంజర్స్ టీం నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి అందించిన రూ.15 వేల నగదును పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేయగా, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్‌గౌడ్ రూ.10 వేల నగదు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మండ్ల సురేందర్ రూ. 5 వేల నగదు అందజేశారు.

ప్రాణాలను కాపాడేది వైద్య వృత్తి మాత్రమే..

- పద్మశ్రీ అవార్డు గ్రహీత, నిమ్స్ ఫార్మర్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రావు

వైద్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, జనవరి 13 : మనిషి రోగాన్ని నయం చేసి ప్రాణాలను కాపాడే వృత్తి వైద్య వృత్తి మాత్రమే అని పద్మశ్రీ అవార్డు గ్రహీత, నిమ్స్ ఫార్మర్ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల్లో చదువుతున్న మెడిసిన్ విద్యార్థులు, వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు గెట్ టు గెదర్ (సమావేశం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ గాంధీ మెడికల్ కళాశాల వైద్యురాలు రమాదేవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం వారిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జితేందర్, వైద్యులు డాక్టర్ జిల్లెల్ల ప్రబాత్, భగవంతు, జనవిజ్ఞాన వేధిక నాయకులు ఎస్.నారాయణ, నాగశేషు, వీరస్వామి, నరేందర్, శ్రీనివాసులు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ముగ్గుల పోటీలు

వనపర్తి టౌన్ : ముగ్గులను పరిశీలిస్తున్న సింగిరెడ్డి వాసంతి

సంక్రాంతి పండుగ సందర్భంగా జోగులాంబగద్వాల, వనపర్తి జిల్లా కేంద్రాల తోపాటు ఆయా మండలాల్లో పలు పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ముగ్గులు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి అలరించారు. అనంతరం న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను నిర్ణయించి గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని 6వ వార్డులో కౌన్సిలర్ కంచె రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి ముఖ్య అతిథిగా హాజరై మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ఆమె నగదు బహుమతులను అందజేశారు. అనంతరం ఆమెను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా కేంద్రంలోని 20వ వార్డులో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, రమేశ్‌గౌడ్, ఆశోక్, రవి, శారద, కవిత, శివ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

- నెట్‌వర్క్ జోగులాంబగద్వాల/వనపర్తి, జనవరి 13

పెబ్బేరులో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలు

మల్దకల్ : దాసరిపల్లిలో నగదును అందజేస్తున్న దాత

బహుమతులు అందజేస్తున్న నాయకులు